ప్రజాశక్తి

బుధవారం 5 జూన్ 2024   8 పేజీలు



ప్రకాశం



బాపట్ల



ఎం.అశోక్‌రెడ్డి
గిద్దలూరు (టిడిపి)



ఎం.ఉగ్ర నరసింహారెడ్డి
కనిగిరి (టిడిపి)



డిబిఎన్.స్వామి
కొండపి (టిడిపి)



కె.నారాయణరెడ్డి
మార్కాపురం (టిడిపి)



దామచర్ల జనార్ధన్
ఒంగోలు (టిడిపి)



బిఎన్.విజయ్‌కుమార్
ఎస్ఎన్‌పాడు (టిడిపి)



గొట్టిపాటి రవికుమార్
అద్దంకి (టిడిపి)



వేగేశన నరేంద్రవర్మ
బాపట్ల (టిడిపి)



ఎంఎం.కొండయ్య
చీరాల (టిడిపి)



ఏలూరి సాంబశివరావు
పర్చూరు (టిడిపి)



అనగాని సత్యప్రసాద్
రేపల్లె (టిడిపి)



నక్కా ఆనందబాబు
వేమూరు (టిడిపి)



మాగుంట శ్రీనివాసులరెడ్డి
ఎంపీ, ఒంగోలు (టిడిపి)



టి.కృష్ణప్రసాద్
ఎంపీ, బాపట్ల (టిడిపి)

సైకిల్ జోరు



తాటిపర్తి చంద్రశేఖర్,
వై.పాలెం (వైసిపి)



బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి,
దర్శి (వైసిపి)

- తెలుగుదేశం కూటమిదే హవా..
- బాపట్ల జిల్లా క్లీన్ స్వీప్..
- ప్రకాశంలో 6 స్థానాలు కైవసం
- గొట్టిపాటి ఐదు సార్లు..
- మరో ఇద్దరు హాట్రిక్ విజయాలు
- బాపట్ల, ఒంగోలు పార్లమెంటు స్థానాల్లోనూ కూటమి అభ్యర్థులే..
- ఇద్దరు మంత్రులు ఘోరపరాజయం..
- మాజీ మంత్రి బాలినేనిదీ అదే బాట..
- వైపాలెం, దర్శిలో వైసిపి గెలుపు..

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో, బాపట్ల జిల్లా

ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో సైకిల్ జోరు కనిపించింది. తెలుగుదేశం కూటమి హవా కొనసాగింది. అనూహ్య విజయాలను తెలుగుదేశం అభ్యర్థులు సాధించారు. వైసిపికి ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. అంచనాలకు మించిన మెజార్టీలు వచ్చాయి. గెలుపు బావుటా ఎగురవేశారు. బాపట్ల జిల్లాలో ఉన్న ఆరు స్థానాలూ తెలుగుదేశం అభ్యర్థులు గెలిచారు. భారీ మెజార్టీలు సాధించారు. వైసిపి అభ్యర్థుల బదిలీ ప్రయోగం బెడిసికొట్టింది. హేమాహేమీలు ఓటమి పాలయ్యారు. మంత్రులు ఆదిమూలపు సురేష్‌తో పాటు మేరుగ నాగార్జున ఓడిపోయారు. లెక్కింపు ప్రక్రియ మధ్యలోనే బయటకు వెళ్లిపోయారు. బాపట్ల జిల్లాలో పోటీ చేసిన ఆరుస్థానాల్లో తెలుగుదేశం అభ్యర్థులు గెలిచారు. ప్రకాశం జిల్లాలో ఆరు స్థానాల్లో విజయం సాధించారు. వైపాలెం, దర్శిల్లో వైసిపి అభ్యర్థులు తాటిపర్తి చంద్రశేఖర్, బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి విజయం సాధించారు. దర్శి లెక్కింపు ఆఖరు దశలో రగడ జరిగింది. లెక్కింపులో అధికారులు సక్రమంగా లేరని, ఆర్‌ఓపై చర్యలు తీసుకోవాలంటూ తెలుగుదేశం ఏజెంట్లు వాకౌట్ చేసి ధర్నా చేశారు. దీంతో కేంద్రంలో ఉద్రిక్తత తలెత్తింది. దర్శిలో వైసిపి అభ్యర్థి బూచేపల్లినే ▶ 2లో



విజయోత్సవంలో భాగంగా విక్టరీ చూపిస్తున్న ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, జనసేన, టిడిపి నేతలు

వైసిపిలో ఇద్దరు విజేతలు..

ప్రకాశం జిల్లాలోనూ సైకిల్ జోరు కనిపించినా రెండు నియోజకవర్గాల్లో మాత్రం వైసిపి అభ్యర్థులు విజయం సాధించారు. దర్శి నుంచి వైసిపి అభ్యర్థి బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి టిడిపి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మిపై విజయం సాధించారు. యర్రగొండపాలెం నుంచి వైసిపి తాటిపర్తి చంద్రశేఖర్ టిడిపి అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబుపై గెలుపొందారు. ఈ రెండు నియోజకవర్గాలను వైసిపి నిలబెట్టుకోగలిగింది.

సైకిల్ జోరు

(మొదటిపేజీ తరువాయి)

అధికారులు విజేతగా ప్రకటించారు. ఇక మిగతా స్థానాల విషయానికి వస్తే ఒంగోలులో దామచర్ల జనార్ధన్ సమీప వైసిపి అభ్యర్థి బాలినేని శ్రీనివాసరెడ్డిపై 34,028 ఓట్ల మెజార్టీతో గెలిచారు. బాలినేని నాలుగు రౌండ్ల తర్వాత కేంద్రం నుంచి వెళ్లిపోయారు. కనిగిరిలో తెలుగుదేశం అభ్యర్థి ఉగ్ర నరసింహారెడ్డి 11,820 ఓట్ల ఆధిక్యతతో గెలిచారు. సంతనూతలపాడులో టిడిపి అభ్యర్థి బిఎన్.విజయ్‌కుమార్ 30,385 ఓట్ల భారీ మెజార్టీతో మంత్రి మేరుగు నాగార్జునపై విజయం సాధించారు. మార్కాపురంలో టిడిపి అభ్యర్థి కందుల నారాయణరెడ్డి వైసిపి అభ్యర్థి అన్నా రాంబాబుపై 13,979 ఓట్ల మెజార్టీతో గెలిచారు. కొండపిలో తెలుగుదేశం అభ్యర్థి డోలావీరాంజనేయస్వామి 23,511 ఓట్ల మెజార్టీతో మంత్రి ఆదిమూలపు సురేష్‌పై విజయం సాధించారు. ఈయన వరుసగా మూడు సార్లు గెలిచి హ్యాట్రిక్ సాధించారు. గిద్దలూరులో టిడిపి అభ్యర్థి ముత్తుమల అశోక్‌రెడ్డి 1014 ఓట్ల స్వల్ప మెజార్టీతో వైసిపి అభ్యర్థి నాగార్జునరెడ్డిపై గెలిచారు. వైపాలెంలో వైసిపి అభ్యర్థి చంద్రశేఖర్ 5,477 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. బాపట్ల జిల్లాలో అద్దంకి నియోజకవర్గం నుంచి వరుసగా నాలుగోసారి గొట్టిపాటి రవికుమార్ విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో 25,070 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారు. ఇప్పటివరకూ ఈయన ఐదుసార్లు వరుసగా గెలిచి జిల్లాలోనే చారిత్రక రికార్డును నెలకొల్పారు. పర్చూరులో తెలుగుదేశం అభ్యర్థి ఏలూరి సాంబశివరావు వైసిపి అభ్యర్థి యడం బాలాజీపై 24,138 ఓట్ల భారీ మెజార్టీతో గెలిచి ఆయనా హ్యాట్రిక్ సాధించారు. ఈ మెజార్టీ కూడా పర్చూరు నియోజకవర్గ చరిత్రలో ఇదే మొదటిసారిగా ఉంది. చీరాల నుంచి టిడిపి అభ్యర్థి ఎంఎం కొండయ్య సమీప వైసిపి అభ్యర్థి కరణం వెంకటేశ్‌పై 20,550 ఓట్ల మెజార్టీతో గెలిచారు. రేపల్లెలో తెలుగుదేశం అభ్యర్థి అనగాని సత్యప్రసాద్ 41 వేల మెజార్టీతో విజయం సాధించారు. బాపట్ల నుంచి టిడిపి అభ్యర్థి నరేంద్రవర్మ 27,768 ఓట్ల మెజార్టీతో గెలిచారు. వేమూరు నుంచి టిడిపి అభ్యర్థి నక్కా ఆనంద్‌బాబు 21,506 ఓట్ల మెజార్టీలో గెలిచారు. ఇక పార్లమెంటు స్థానాల్లోనూ తెలుగుదేశం అభ్యర్థులు భారీ మెజార్టీతో ముందున్నారు. బాపట్ల పార్లమెంటు బరిలో తెలుగుదేశం అభ్యర్థి టి.కృష్ణప్రసాద్ 2 లక్షలకు పైగా మెజార్టీలో ఉన్నారు. ఒంగోలు పార్లమెంటులోనూ మాగుంట శ్రీనివాసులరెడ్డి భారీ ఆధిక్యతలో ఉన్నారు.

టిడిపి, వైసిపి కార్యకర్తల మధ్య ఘర్షణ

-రాళ్లు విసురుకున్న రెండు పార్టీల శ్రేణులు

- ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి-మార్కాపురం

ఎన్నికల ఫలితాలు వెలువడిన సందర్భంగా టిడిపి ఆధిక్యంలోకి రావడంతో ఆ పార్టీ శ్రేణులు తర్లుపాడు మండలం, గానుగపెంటలో సంబరాలు మొదలుపెట్టాయి. ఇదే క్రమంలో అక్కడే వైసిపి కార్యకర్తలకు, టిడిపి కార్యకర్తలకు మధ్య మాటామాటా పెరిగి.. ఘర్షణకు దారితీసింది. ఇరు పార్టీల కార్యకర్తలూ రాళ్ల విసురుకున్నారు. ఈ ఘర్షణలో వైసిపికి చెందిన కొండయ్య, వరిగల కొండయ్య, రాజులకు గాయాలయ్యాయి. వీళ్లంతా మార్కాపురంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. పరిస్థితిని తర్లుపాడు ఎస్ఐ వి.సుధాకర్ పర్యవేక్షించారు.



సిఎస్‌పురంలో స్వీట్లు తినిపించుకుంటున్న నాయకులు

కనిగిరిలో 'ఉగ్ర' విజయం

14,780 ఓట్ల మెజార్జీతో గెలుపు

ప్రజాశక్తి -కనిగిరి

కనిగిరి నియోజక వర్గంలో టిడిపి కూటమి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఘన విజయం సాధించాడు. మొత్తం 22 రౌండ్లలో ఓట్లను లెక్కించారు. 14 రౌండ్లలో టిడిపి తన ఆధిక్యాన్ని కొనసాగించి విజయాన్ని చేజిక్కించుకుంది. వైసిపి 8 రౌండ్ల ఆధిక్యంతో సరిపెట్టుకొని ఓటమిని చవిచూసింది. మొత్తం 22 రౌండ్లలో కలిపి టిడిపి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డికి 1,05,081 ఓట్లు వచ్చాయి. వైసిపి అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్‌కు 91,120 ఓట్లు లభించాయి. దీంతో ఉగ్ర 13,961 ఓట్ల మెజారిటీ వచ్చింది.పోస్టల్ బ్యాలెట్లలో 819 ఓట్లు మెజార్టీ వచ్చింది. దీంతో మొత్తం 14,780 ఓట్లతో విజయం సాధించారు.

రౌండ్ల వారీగా మెజార్టీ ఇలా...

తొలి రౌండ్‌లో వైసిపి అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్‌కు 4,668 ఓట్లు వచ్చాయి. డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహరెడ్డికి 4,593 ఓట్లు వచ్చాయి. దీంతో వైసిపికి 75 ఓట్ల మెజారిటీ లభించింది. రెండో రౌండ్‌లో వైసిపి అభ్యర్థి దద్దాలకు 9,086 ఓట్లు రాగా, డాక్టర్ ఉగ్రకు 9144 ఓట్లు వచ్చాయి. దీంతో వైసిపికి 662 ఓట్ల మెజారిటీ లభించింది. మూడో రౌండ్‌లో దద్దాలకు 15,218 ఓట్లు రాగా ఉగ్రకు 14,737 ఓట్లు వచ్చాయి. దీంతో వైసిపి 481 ఓట్ల మెజారిటీ లభించింది. నాల్గో రౌండ్‌లో దద్దాలకు 19,932 ఓట్లు రాగా ఉగ్రకు 19,342 ఓట్లు వచ్చాయి. దీంతో వైసిపికి 590 ఓట్ల మెజారిటీ లభించింది. ఐదో రౌండ్లో డాక్టర్ ఉగ్రకు 5,266 ఓట్లు రాగా దద్దాలకు 4,806 ఓట్లు వచ్చాయి. దీంతో టిడిపికి 460 ఓట్ల మెజారిటీ వచ్చింది. ఆరో రౌండ్‌లో ఉగ్రకు 5,157 ఓట్లు రాగా దద్దాలకు 4,035 ఓట్లు వచ్చాయి. దీంతో టిడిపికి 1,122 ఓట్లు మెజారిటీ లభించింది. ఏడో రౌండ్లో ఉగ్రకు 4,411 ఓట్లు రాగా దద్దాలకు 4,107 ఓట్లు వచ్చాయి. టిడిపికి 304 ఓట్ల మెజారిటీ లభించింది. ఎనిమిదో రౌండ్లో దద్దాలకు 4, 266 ఓట్లు రాగా ఉగ్రకు 4,083 ఓట్లు వచ్చాయి. దీంతో వైసిపి 183 ఓట్ల మెజారిటీ లభించింది. తొమ్మిదో రౌండ్లో ఉగ్రకు 6,201 ఓట్లు రాగా దద్దాలకు 4,595 ఓట్లు వచ్చాయి. టిడిపికి 1,606 ఓట్ల మెజారిటీ లభించింది. పదో రౌండ్లో ఉగ్రకు 6,377 ఓట్లు రాగా దద్దాలకు 3,246 ఓట్లు వచ్చాయి. టిడిపికి 3,131 ఓట్లు మెజారిటీ లభించింది. 11వ రౌండ్ లో ఉగ్రకు 6,475 ఓట్లు రాగా దద్దాలకు 5,047 ఓట్లు వచ్చాయి. టిడిపికి 1,428 ఓట్ల మెజారిటీ లభించింది. 12వ రౌండ లో దద్దాలకు 5,116 ఓట్లు రాగా ఉగ్రకు 4,984 ఓట్లు వచ్చాయి. వైసిపి 132 ఓట్ల మెజారిటీ లభించింది. 13వ రౌండ్ లో దద్దాలకు 4,574 ఓట్లు రాగా ఉగ్రకు 3,525 ఓట్లు వచ్చాయి. వైసిపి 1,049 ఓట్ల మెజారిటీ లభించింది. 14వ రౌండ్ లో ఉగ్రకు 4,794 ఓట్లు రాగా దద్దాలకు 3,702 ఓట్లు వచ్చాయి. టిడిపికి 1,092 ఓట్ల మెజారిటీ లభించింది. 15వ రౌండ్ లో ఉగ్రకు 4,580 ఓట్లు రాగా దద్దాలకు 3,603 ఓట్లు వచ్చాయి. టిడిపికి 97 ఓట్ల మెజారిటీ లభించింది. 16వ రౌండ్‌లో ఉగ్రకు 4,626 ఓట్లు రాగా దద్దాలకు 4260 ఓట్లు వచ్చాయి. టిడిపికి 366 ఓట్ల మెజారిటీ లభించింది. 17వ రౌండ్లో ఉగ్రకు 4,869 ఓట్లు రాగా దద్దాలకు 4044 ఓట్లు వచ్చాయి. టిడిపికి 825 ఓట్లు మెజారిటీ లభించింది. 18వ రౌండ్ లో ఉగ్రకు 4,093 ఓట్లు రాగా దద్దాలకు 3,707 ఓట్లు వచ్చాయి. టిడిపికి 386 ఓట్లు మెజారిటీ లభించింది. 19వ రౌండ్లో ఉగ్రకు 4338 ఓట్లు రాగా దద్దాలకు 3724 ఓట్లు వచ్చాయి. టిడిపికి 614 ఓట్ల మెజారిటీ లభించింది. 20వ రౌండ్ లో ఉగ్రకు 5,646 ఓట్లు రాగా దద్దాలకు 4,166 ఓట్లు వచ్చాయి. టిడిపికి 1,480 ఓట్ల మెజారిటీ లభించింది. 21వ రౌండ్‌లో ఉగ్రకు 5,362 ఓట్లు రాగా దద్దాలకు 3,064 ఓట్లు వచ్చాయి. టిడిపికి 2,298 ఓట్ల మెజారిటీ లభించింది. 22వ రౌండ్ లో దద్దాలకు 1,126 ఓట్లు రాగా ఉగ్రకు 952 ఓట్లు వచ్చాయి. వైసిపి 174 ఓట్ల మెజారిటీ లభించింది. మొత్తం 22 రౌండ్లలో కలిపి టిడిపి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి 1,05,081 ఓట్లు వచ్చాయి. వైసిపి అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్‌కు 91,120 ఓట్లు వచ్చాయి. దీంతో టిడిపి అభ్యర్థి డాక్టర్ ఉగ్రకు 13,961 ఓట్ల మెజారిటీ లభించింది.



డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి



ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి



ఎన్నికల కౌంటింగ్ కేంద్ర ంలో మాగుంట, డాక్టర్ ఉగ్ర

ఇష్టం లేకుండా వచ్చి.. ఓటమి పాలై..

- నిరాశతో వెనుదిరిగిన ఆదిమూలపు సురేష్

ప్రజాశక్తి-శింగరాయకొండ

రాష్ట్ర మున్సిపల్ పట్టణాభివద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఇష్టం లేకుండానే కొండపి నియోజక వర్గానికి వచ్చారు. ఎన్నికల్లో ఓటమి పాలై కష్టంతో వెనుదిరిగి వెళ్లారు. యర్రగొండపాలెంలో రెండుసార్లు, సంతనూతల పాడులో ఒకసారి వరుస విజయాలతో హ్యాట్రిక్ సాధించారు. 2024 ఎన్నికల్లో కొండేపి నియోజకవర్గానికి వచ్చారు. కొండపిలో వరుసగా రెండు సార్లు వైసిపి ఓడిపోయింది. దీంతో ఎలాగైనా టిడిపి సిట్టింగ్ ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామిని ఓడించాలన్న లక్ష్యంతో వైసిపి మంత్రి ఆదిమూలపు సురేష్‌ను ఇక్కడ నుంచి రంగంలోకి దింపింది. 2019 పోటీచేసి ఓడి పోయిన వెంకయ్య, వైసిపి కొండపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు ప్రక్కన పెట్టారు. మాదాసి వెంకయ్య ఎన్నికలకు దూరంగా ఉన్నారు. వరికూటి అశోక్‌బాబును బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గానికి పంపారు. మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన చేశారు. తన అనుభవాన్ని వినియోగించినప్పటికీ కొండపి నియోజకవర్గంలో ఓటమి తప్పలేదు. డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి మంత్రి ఆది మూలపు సురేష్‌పై 23, 511ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. గతంలో హ్యాట్రిక్ సాధించిన ఆదిమూలపు సురేష్ నాలుగోసారి ఓటమి చెందాడు. డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మూడో సారి గెలిచి హ్యాట్రిక్ సాధించాడు.



ఆదిమూలపు సురేష్

కౌంటింగ్ మధ్యలోనే వెళ్లిన వైనం....

టంగుటూరు రైజ్ ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్నికల ఓట్లు లెక్కిస్తున్నప్పటికీ మంత్రి ఆది మూలపు సురేష్ మధ్యలో వెళ్లిపోయారు.

జగన్ వచ్చినా దక్కని విజయం....

కొండపి నియోజకవర్గంలో మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ గెలుపు కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. టంగుటూరులో సభ నిర్వహించిన మంత్రి ఆదిమూలపు సురేష్‌ను గెలిపించాలని ప్రజలను కోరారు. అయినప్పటికీ ఫలితం లేకుండా పోయింది.

ప్రజాశక్తి 3
బుధవారం 5 జూన్ 2024

కొండపిలో డాక్టర్ స్వామి 'హ్యాట్రిక్'

23,511 ఓట్ల మెజార్టీలో విజయం



డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి

ప్రజాశక్తి-శింగరాయకొండ, కొండపి

కొండపి నియోజక వర్గ టిడిపి అభ్యర్థి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి హ్యాట్రిక్ విజయం సాధించారు. 2009లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జివి.శేషు చేతిలో స్వామి ఓటమిపాలయ్యారు. ఆ తరువాత 2014లో విజయం సాధించాడు. వైసిపి అభ్యర్థి జూపూడి ప్రభాకర్‌రావు పై డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి 5,440 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. 2019 ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి డాక్టర్ మాదాసి వెంకయ్యపై 1024 ఓట్ల మెజారిటీతో రెండోసారి విజయం సాధించారు. 2024 ఎన్నికల్లో రాష్ట్ర మున్సిపల్ పట్టణాభివద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌పై 23,511 ఓట్ల మెజారిటీతో డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మూడోసారి విజయం సాధించారు. కొండపి నియోజక వర్గంలో హ్యాట్రిక్ సాధించిన వ్యక్తిగా డాక్టర్ స్వామి నిలిచారు.

సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి ఘన విజయం సాధిండచంతో తెలుగు తమ్ముళ్లు సంబరాలు చేసుకున్నారు. బాణా సంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. మొదటి రౌండ్ నుంచి చివరి రౌండ్ వరకూ టిడిపి ఆధిక్యం కొనసాగింది. మండల పరిధిలోని అన్ని గ్రామాల్లోనూ టిడిపి నాయకులు సంబరాలు చేసుకున్నారు. కొండపి నియోజకవర్గంలో మొత్తం 2,39,669 ఓట్లు ఉన్నాయి. అందులో 2,11,787 ఓట్లు పోలయ్యాయి. అందులో టిడిపి కూటమి అభ్యర్థి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామికి 1,15,310 ఓట్లు వచ్చాయి. వైసిపి అభ్యర్థి వైసిపి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌కు 91,178 ఓట్లు వచ్చాయి.

రౌండ్ల వారీగా వచ్చిన మెజార్టీ

రౌండ్	మొత్తం ఓట్లు	వైసిపి	టిడిపి	మెజార్టీ
1.	10621	4761	5664	903 టిడిపి
2.	11098	5504	5300	204 వైసిపి
3.	10409	4691	5334	643 టిడిపి
4.	10715	4929	5558	629 టిడిపి
5.	11883	5338	6345	1007 టిడిపి
6.	12111	5491	6391	900 టిడిపి
7.	9992	3480	6290	2810 టిడిపి
8.	11262	5254	5708	454 టిడిపి
9.	10740	4236	6276	2040 టిడిపి
10.	11240	4982	6026	1044 టిడిపి
11.	9909	3846	5882	2036 టిడిపి
12.	11384	5041	6111	1070 టిడిపి
13.	9874	4735	4885	1150 టిడిపి
14.	8400	3422	4755	1333 టిడిపి
15.	9796	3763	5682	1919 టిడిపి
16.	9439	4092	5140	1048 టిడిపి
17.	10736	3902	5548	1646 టిడిపి
18.	10239	3836	6037	2201 టిడిపి
19.	8341	3629	4411	782 టిడిపి
20.	11449	5152	5880	728 టిడిపి
21.	2149	1094	987	107 వైసిపి

భారీ స్క్రీన్‌పై ఎన్నికల ఫలితాలు వీక్షణ

ప్రజాశక్తి- టంగుటూరు

సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా ఫలితాలను వీక్షించేందుకు స్థానిక ఐటిటిలో టంగుటూరు మాజీ సర్పంచి బెల్లం జయంతిబాబు ఆధ్వర్యంలో భారీ స్క్రీన్ ఏర్పాటు చేశారు. టిడిపి కూటమి విజయం సాధించడంతో సంబరాలు చేసుకున్నారు. మిఠాయిలు పంచారు. అనంతరం భోజనం సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో బెల్లం జయంతి బాబు, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, మక్కెన హరిబాబు, కామని నాగశ్రీను తదితరులు పాల్గొన్నారు.

ప్రతి రౌండ్‌లోనూ టిడిపికి మెజార్టీ

30,385 ఓట్ల మెజార్టీతో గెలిచిన విజయకుమార్

ప్రజాశక్తి -నాగులుప్పలపాడు,సంతనూతలపాడు

సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్‌లో ప్రతి రౌండ్‌లోనూ టిడిపి ఆధిక్యం కొనసాగింది. సంతనూతలపాడు నియోజక వర్గానికి సంబంధించిన మొత్తం 19 రౌండ్లలో ఓట్లను లెక్కించారు. అన్ని రౌండ్లలో టిడిపికి మెజార్టీ వచ్చింది. టిడిపి కూటమి అభ్యర్థి బిఎన్.విజయకుమార్ 30385 ఓట్ల మెజార్జీతో విజయం సాధించారు. లెక్కింపు మధ్యలోనే వైసిపి అభ్యర్థి, మంత్రి మేరుగు నాగార్జున కౌంటింగ్ హాలు నుంచి బయటకు వెళ్లిపోయారు. తొలుత పోస్టల్ బ్యాలెట్స్‌ను లెక్కించారు. మొత్తం 2,304 ఓట్లు పోలు కాగా అందులో 102 ఓట్లు చెల్లలేదు. నోటాకు 15 ఓట్లు పడ్డాయి. టిడిపి అభ్యర్థి విజయకుమార్‌కు 1431 ఓట్లు, వైసిపి ఆభ్యర్థి మంత్రి మేరుగు నాగార్జునకు 720 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ అభ్యర్థి పాలపర్తి విజేష్‌రాజ్ కు 22 ఓట్లు, బిఎస్‌పి అభ్యర్థి కైలా వెంకట్రావుకు 2 ఓట్లు, ఇండిపెండెంట్ అభ్యర్థులకు ఒక్కొక్క ఓటు వచ్చింది. పోస్టల్ బ్యాలెట్ ఓట్లు కలుపుకొని టిడిపి అభ్యర్థికి 1,05,757 ఓట్లు వచ్చాయి. వైసిపి అభ్యర్థి మేరుగు నాగార్జునకు 75,372 ఓట్లు వచ్చాయి. దీంతో విజయకుమార్ 30,385 ఓట్ల మెజారిటీతో గెలు పొందినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి గోపాలకృష్ణ ప్రకటించారు. అనంతరం ధ్రువీకరణ పత్రం అందచేశారు.



ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న విజయకుమార్

టిడిపి శ్రేణుల సంబరాలు

చీమకుర్తి : సంతనూతలపాడు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి బిఎన్.విజయకుమార్ విజయం సాధించడంతో ఆ పార్టీ నాయకులు,కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. టిడిపి జిల్లా నాయకులు కాట్రగడ్డ రమణయ్య ఆధ్వర్యంలో భారీ కేక్ చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.బాణాసంచా కాల్చారు. ఇస్లాంపూట సెంటర్‌లో ముస్లింయూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను మాజీ కోఆప్షన్ సభ్యులు ఎస్‌కె. ఆహమ్మద్‌బాషా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కందిమళ్ళ నాగేశ్వరరావు, ముస్లిం యూత్ అధ్యక్షుడు ఎస్‌కె.రఫీ, నాయకులు అప్‌సాలేహా, అహమ్మద్‌బాషా, షరీఫ్, ఆరీఫ్, సయ్యద్ రఫీ, అమానుల్లా, గౌస్‌మెుహిద్దీన్, మునీర్ ,హిద్దు, బాజీ తదితరులు పాల్గొన్నారు.

మండల ప్రజల హర్షం

మద్దిపాడు : సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి కూటమి సంతనూతలపాడు నియోజక వర్గ అభ్యర్థి బిఎన్. విజయ్ కుమార్ ఘన విజయం సాధించడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. టిడిపి మండల అధ్యక్షుడు మండవ జయంత్ బాబు బిఎన్.విజయ్ కుమార్‌కు శు భాకాంక్షలు తెలిపారు. వివిధ గ్రామాల్లో టిడిపి నాయకులు,కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు.



చీమకుర్తిలో కేక్ కట్ చేస్తున్న నాయకులు



మద్దిపాడు నాయకులతో కలిసి విక్టరీ చూపిస్తున్న విజయకుమార్

టిడిపిలో ఆనందం, వైసిపి నైరాశ్యం

ప్రజాశక్తి- సిఎస్ పురంరూరల్

సార్వత్రిక ఎన్నికలలో టిడిపి ఘన విజయం సాధించడంతో తెలుగుదేశం శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. ఘోర పరాజయాన్ని మూట కట్టుకున్న వైసిపి శ్రేణులు నైరాశ్యంలో మునిగిపోయారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలు, మహిళలు తమకు అనుకూలంగా ఉన్నారని, సైలెంట్ ఓటింగ్ తమను గెలిపిస్తుందని ఇప్పటి వరకు ఆశతో వున్న వైసీపీ శ్రేణులు మంగళవారం నాటితో కౌంటింగ్‌లో ఘోర పరాజయం ఎదురు కావడంతో తీవ్ర నిరాశకు లోనయ్యారు. జగన్మోహన్ రెడ్డి పాలన వైఫల్యం తమను గెలిపిస్తుందనే ధీమా నిజం కావడంతో టిడిపి శ్రేణులు ఆనందంతో సంబరాలు చేసుకున్నారు.

వైసిపి కోటలకు బీటలు

వైసిపికి కోటలుగా ఉన్న పలు పంచాయతీలోలనూ మెజార్టీ తగ్గడంతో వైసీపీ శ్రేణులు డీలా పడిపోయారు. మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు సొంత పంచాయతీ కోవిలంపాడులో టిడిపికి ఆధిక్యం వచ్చింది. యాదవ సామాజిక వర్గం ఎక్కువగా ఉన్న పెదరాజుపాలెం, బోయమడుగుల, ఏకునాంపురం పంచాయతీల్లో వైసిపి స్వల్ప మెజార్టీ వచ్చింది. దీంతో ఆ పార్టీ శ్రేణులు జీర్ణించుకోలేక పోతున్నారు.కదిరి బాబూరావు స్వగ్రామమైన శీలంవారిపల్లెలో కేవలం 23 ఓట్ల మెజార్టీ రావడం మండలంలో చర్చానీయాంశంగా మారింది.



స్వీట్లు తినిపించుకుంటున్న నాయకులు

టిడిపి నాయకుల సంబరాలు

పజాశక్తి -కనిగిరి

టిడిపి కూటమి కనిగిరి నియోజక వర్గ అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి విజయం సాధించడంతో స్థానిక కార్యాలయంలో సంబరాలు చేసుకున్నారు. స్వీట్లు పంచి సంతోషం వ్యక్తిం చేశారు. పురవీధుల్లో బాణాసంచా కాల్చి రంగులు చల్లుకుంటూ సంబరాలు చేసుకున్నారు.

పామూరు : టిడిపి కనిగిరి నియోజక వర్గ అభ్యర్థి ఉగ్ర నరసింహ రెడ్డి విజయం సాధించడంతో ఆపార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. బాణా సంచా కాల్చి ఒకరిపై ఒకరు గులాం చల్లుకున్నారు.

'వెలిగండ్ల'లో టిడిపికి మెజార్టీ

ప్రజాశక్తి-వెలిగండ్ల

వైసిపి దద్దాల నారాయణ సొంత మండలం అయిన వెలిగండ్లలో టిడిపికి 326 ఓట్ల మెజార్టీ వచ్చింది. 2019 ఎన్నికల్లో వెలిగండ్ల మండలంలో వైసిపికి 5,650 ఓట్ల మెజార్జీ వచ్చింది. రెండు, మూడు పోలింగ్ కేంద్రాల్లో తప్ప మిగతా అన్ని కేంద్రాల్లో టిడిపి మెజార్టీ వచ్చింది. మండలం మొత్తం 28, 655 మంది ఓటర్లు ఉన్నారు. అందులో 25,168 పోలయ్యాయి.

జరుగుమల్లిలో 5705 ఓట్ల మెజార్టీ

ప్రజాశక్తి- జరుగుమల్లి

జరుగుమల్లి మండలంలో టిడిపి అభ్యర్థికి 5,705 ఓట్ల మెజారీ వచ్చినట్లు టిడిపి మండల అధ్యక్షుడు పోకూరి రవీంద్రబాబు తెలిపారు. కామేపల్లిలో 1011 ఓట్ల మోజారీ వచ్చినట్లు ఆ గ్రామా మాజీ సర్పంచి ఏలూరి రాంబాబు తెలిపారు. అదేవిధంగా ఎన్ఎన్ ఖండ్రికలో 94, వర్ధినేనివారిపాలెం 85, పచ్చవ 309, చతుకుపాడు 313, రెడ్డిపాలెం 144, అక్కచెఱువుపాలెం 274, రామచంద్రాపురం 201, నరశింగోలు 268, చిరికూరపాడు 506, దావగూడూరు 212, చింతల పాలెం 416, పాలేటిపాడు 190, సాధువారిపాలెం 51, కె. బిట్రగుంట 501, నందనవనం 543, ఎడ్లూరపాడులో 506 ఓట్లు మెజార్టీ టిడిపికి వచింది.



సంబారాలు చేసుకుంటున్న దామచర్ల సత్య, మాగుంట

భారీ స్క్రీన్‌పై ఫలితాల వీక్షణం

ప్రజాశక్తి-శింగరాయకొండ

కొండపి నియోజకర్గ ఎన్నికల ఫలితాలను వీక్షించేందుకు టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహన కార్యదర్శి దామచర్ల సత్య ఆధ్వర్యంలో భారీ స్క్రీన్ ఏర్పాటు చేశారు. నాయుడుపాలెం వద్ద ఐఒసి ఎదురుగా ఉన్న ఆంజనేయ టుబాకో కంపెనీలో భారీ స్క్రీన్ ను ఏర్పాటు చేశారు. ఉదయం ఫలితాలు పూర్తయ్యే వరకూ దామచర్ల సత్య దామచర్ల పూర్ణచంద్రరావు అక్కడే కార్యకర్తలతో గడిపారు. టిడిపి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాస్ రెడ్డి అక్కడకు చేరుకొని దామచర్ల సత్య, దామచర్ల పూర్ణచంద్రరావుతో గెలుపు ఆనందాన్ని పంచుకున్నారు. ఉదయం సమయంలో పోలీసులు భారీ స్క్రీన్‌ను ఆపే ప్రయత్నాలు చేసినప్పటికీ దామచర్ల సత్య పోలీసులకు అడ్డం తిరిగి కార్యకర్తల కోసం ఆపే ప్రసక్తే లేదని చెప్పి పోలీసులను వెనక్కి పంపారు.

ఉత్కంఠ రేపిన కౌంటింగ్

- చివరి రౌండ్ వరకూ దోబూచులాడిన గెలుపు
- 2, 597 ఓట్లతో గెలుపొందిన వైసిపి అభ్యర్థి బూచేపల్లి

ప్రజాశక్తి-దర్శి



దర్శి నియోజకవర్గ కౌంటింగ్ మంగళవారం ఉత్కంఠ భరితంగా సాగింది. మొదట రౌండ్ నుంచి కూడా చివరి రౌండ్ వరకూ టిడిపి, వైసిపి మధ్య నువ్వా-నేనా అన్నట్లుగా పోటీ జరిగింది. తొలి రెండు రౌండ్లలో వైసిపి అభ్యర్థి బూచేపల్లి మెజారిటీ వచ్చింది. తర్వాత రెండు రౌండల్లో టిడిపి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మీ మెజార్టీ వచ్చింది. దొనకొండ మండలంలో వైసిపికి 434 మెజార్టీ వచ్చింది. కురిచేడు మండలం ఓట్ల లెక్కింపు పూర్తయ్యే సరికి టిడిపి 863 ఓట్ల మెజార్టీ వచ్చింది. దర్శి మండలం లెక్కింపు అయ్యేటప్పటికీ టిడిపి 1050 ఓట్ల మెజార్టీలో ఉంది. ముండ్లమూరు మండలం లెక్కింపు పూర్తయ్యే సరికి టిడిపి 830 ఓట్ల మెజార్టీలో ఉంది. తాళ్లూరు మండలం లెక్కింపు పూర్తయ్యే సరికి వైసిపికి మెజార్టీ వచ్చింది. చివరకూ వైసిపి అభ్యర్థి బూచేపల్లి శివ ప్రసాద్‌రెడ్డి 2,597 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.

కామ్రేడ్ కుంచాల రాజాలు మృతి

ప్రజాశక్తి - చీరాల

సిపిఎం సీనియర్ సభ్యులు, కామ్రేడ్ కుంచాల రాజాలు (65) అనారోగ్యంతో మంగళవారం మృతిచెందాడు. రాజాలు ఎంతో కమిట్‌మెంట్‌తో పార్టీ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొనేవారు. కుటుంబ సభ్యులను సైతం పార్టీ కార్యకమాల్లో పాల్గొనే ప్రోత్సహించేవారు పార్టీ సిద్ధాంతం కోసం కట్టుబడి పనిచేసేవారు. పార్టీ తరపున నిర్వహించే ప్రతి పోరాటంలోనే రాజాలు పాల్గొనే వారు. రాజాలు బౌతిక కాయాన్ని సిపిఎం పట్టణ కార్యదర్శి ఎన్.బాబూరావు, ఎం.వసంతరావు, పి.కొండయ్య సందర్శించి నివాళల ర్పించారు. రాజాలు మృతి పార్టీకి, వారి కుటుంబ సభ్యులకు తీరనిలోటని తెలిపారు. బుధవారం ఉదయం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

టిడిపికి 1450 ఓట్ల మెజార్టీ

ప్రజాశక్తి-సిఎస్.పురం

సిఎస్‌పురం మండలంలో టిడిపి 1450 ఓట్ల ఆధిక్యత వచ్చింది. ఎన్నికల అయిన తర్వాత తెలిగండ్ల మండలంలో టిడిపికి 1500 మెజార్టీ రావచ్చని అంచనా వేశారు. అందుకు తగ్గట్టు గానే 1450 మెజార్టీ వచ్చింది. సిఎస్‌పురంలో 1245 ఓట్లు మెజారిటీ లభించింది. గ్రామాల్లో 200 మోజార్టీ వచ్చింది. సిఎస్ పురం లోని ఆరు పోలింగ్ కేంద్రాల్లోనూ టిడిపికే మెజార్టీ వచ్చింది. టిడిపి విజయం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

ప్రజాశక్తి 5
బుధవారం 5 జూన్ 2024



ఏలూరికి డిక్లరేషన్

పర్చూరు ఎమ్మెల్యేగా విజయం సాధించిన ఏలూరి సాంబశివరావుకు అధికారులు మంగళవారం డిక్లరేషన్ పారం అందజేశారు.

ఒంగోలులో 'డిజె' మోత

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్, ఒంగోలు కలెక్టరేట్
ఒంగోలు నియోజకవర్గ ఓటర్లు అభివృద్ధి నినాదానికి పట్టం కట్టారు. దీంతో ఒంగోలు నియోజకవర్గంలో ఎన్‌డిఎ కూటమి అభ్యర్థి దామచర్ల జనార్ధన్ (డిజె) భారీ విజయాన్ని సాధించారు. 2014 నుంచి 2019వరకు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు దామచర్ల జనార్ధన్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలే ఇంతటి ఘన విజయానికి ప్రధాన కారణంగా చెప్పవచ్చు. అప్పట్లో ఆయన నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి పనిచేయడం, అభివృద్ధిపై దృష్టి పెట్టి పనిచేయడం కలిసివచ్చింది. 2019 ఎన్నికల్లో వైసిపి ప్రభంజనంలో దామచర్ల జనార్ధన్ ఓటమి పాలైనప్పటికీ నియోజకవర్గాన్నే అంటిపెట్టుకొని ఉన్నారు. కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ టిడిపిని బలోపేతం చేయడంపై దృష్టి పెట్టారు. ఇప్పుడు మరోసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు. దీంతో నియోజకవర్గంలో టిడిపి శ్రేణులు సంబరాల్లో మునిగితేలారు. డిజె.. డిజె.. అంటూ సందడి చేశారు. 'డిజె' సౌండ్ గట్టిగా మోగించారంటూ నినాదాలు చేశారు.



డిక్లరేషన్ ఫారంతో దామచర్ల జనార్ధన్, నాగసత్యలత

34,026 మెజార్టీతో గెలుపు

రెండోసారి ఎమ్మెల్యేగా అసెంబ్లీలో దామచర్ల అడుగు పెట్టనున్నారు. వైసిపి అభ్యర్థి, ప్రత్యర్థి బాలినేని శ్రీనివాసరెడ్డిపై ఆయన 34,026 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ప్రకాశం జిల్లాలో గెలిచిన టిడిపి ఎమ్మెల్యేలందరిలో మెజార్టీలోనూ దామచర్ల రికార్డ్ నెలకొల్పారు.

ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటా

ఒంగోలు నియోజకవర్గ ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు తెలిపారు. అధికారం, ధనబలం ఎప్పటికీ శాశ్వతం కావనే విషయాన్ని గుర్తుంచుకోవాలని బాలినేని శ్రీనివాసరెడ్డికి పరోక్షంగా సూచించారు. బాలినేని శ్రీనివాసరెడ్డి.. సంస్కారం లేకుండా తాను మాట్లాడతానని, ఆడవాళ్ల జోలికి వెళ్లినట్లు ఇష్టారీతిన మాట్లాడారన్నారు. తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ మహిళల జోలికి వెళ్లదని స్పష్టం చేశారు. గతంలో బాలినేని పనైపోయిందని చెప్పానని, ఆయన, కొడుకు హైదరాబాద్‌కు మకాం మారుస్తారన్నారు. ఒంగోలును గంజాయి రహిత నగరంగా మారుస్తామన్నారు.

వైసిపి కంచుకోట బద్దలు..

గిద్దలూరులో టీడీపీ విజయం

ప్రజాశక్తి-గిద్దలూరు: వైసిపి కంచుకోటను టిడిపి అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి బద్దలు కొట్టారు. 25 సంవత్సరాల తరువాత గిద్దలూరు గడ్డపై టీడీపీ గెలిచిందని పలువురు తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అశోక్‌రెడ్డికి రిటర్నింగ్ అధికారి నాగజ్యోతి డిక్లరేషన్ ఫారం అందజేశారు.



డిక్లరేషన్ అందుకుంటున్న ముత్తుముల అశోక్‌రెడ్డి

ప్రజల తీర్పు వైసీపీకి చెంపపెట్టు

- జగన్ అరాచక పాలనకు ఓటుతో గుణపాఠం
- ప్రతిపక్ష హొదా కోల్పోయిన వైసిపి
- పార్లమెంటు పరిధిలో టిడిపి జెండా రెపరెపలు
- ఎంఎల్‌ఎ ఏలూరి సాంబశివరావు

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

రాష్ట్రంలో ప్రజలు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమని, ఈ విజయం ప్రజా విజయమని ఎంఎల్‌ఎ ఏలూరి సాంబశివరావు అన్నారు. బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల పోలింగ్ కేంద్రం వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ఒక నిశ్శబ్ద విప్లవం బద్దలైందని అన్నారు. ఒక అరాచక, దౌర్జన్య, అక్రమ పాలనకు ప్రజలు చరమగీతం పాడారని అన్నారు. గత 5ఏళ్లుగా ప్రజలు హింసకు, దౌర్జన్యానికి గురై తమ ఆవేశాన్ని ఓటు హక్కుతో జగన్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా


ఎంఎల్‌ఎ ఏలూరి సాంబశివరావు

ప్రజలు ఇచ్చిన ఈ తీర్పు రాష్ట్ర చరిత్రలో ఓ నూతన అధ్యాయమని అన్నారు. వైసీపీకి ఈ తీర్పు ఓ చెంపపెట్టు అన్నారు. ప్రజల ఆశలు ఆకాంక్షలు కనుగుణంగా ప్రభుత్వాలు నడుచుకోవాలని ఈ తీర్పు గుణపాఠం నేర్పింద న్నారు. బాపట్ల పార్లమెంటులో ఏడు నియోజకవర్గాల్లో పసుపు జెండా ఎగరవేశామని అన్నారు. జగన్ వికృత చేష్టల వల్ల ప్రతిపక్ష హొదా సైతం దక్కలేదని అన్నారు.

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తాం

ప్రజలు ఇచ్చిన ఈ అపూర్వ, అద్భుత విజయాన్ని ప్రజా సంక్షేమం, అభివృద్ధికి, రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రగామి గా నిలుపుతామని అన్నారు. ప్రజల ఆకాంక్షలు కనుగుణం గా పాలన ఉంటుందని అన్నారు. టిడిపి, జనసేన, బిజెపి కూటమిని ఆశీర్వదించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

టిడిపి అధినేత చంద్రబాబుపై నమ్మకంతో విజయం కట్టబెట్టిన ప్రజలందరికీ, జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. పర్చూరు చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా అపూర్వ విజయాన్ని తనకు అందించడం తన అదృష్టం అన్నారు. పార్లమెంటులోని ఏడు స్థానాలను చంద్రబాబుకు గిఫ్ట్‌గా అందిస్తామని అన్నారు. బాపట్ల ఖిల్లాపై టిడిపి జెండా ఎగరవేశామని అన్నారు.

నరేంద్రవర్మకు పట్టం కట్టిన బాపట్ల ప్రజలు

- రెండు దశాబ్దాల తర్వాత టిడిపి జెండా రెపరెపలు
- అంచనాలకు మించిన ఫలితంతో సంచలనం

ప్రజాశక్తి - బాపట్ల

నియోజకవర్గ ఓటర్లు భారీ మెజారిటీతో వేగేశన నరేంద్ర వర్మకు ఎంఎల్‌ఎగా పట్టం కట్టారు. ప్రజలు ఇచ్చిన దిమ్మతిరిగే తీర్పుతో ఓటర్లు గింగిరాలు తిప్పారు. రెండు దశాబ్దాల తరువాత పసుపు జెండా పట్టు సాధించింది. టిడిపి కూటమి అభ్యర్థిగా పోటీ చేసిన వేగేశన నరేంద్ర వర్మ తొలిసారిగా ఎంఎల్‌ఎగా భారీ మెజార్టీతో విజయకేతనం ఎగురవేశారు. ప్రతి రౌండ్లో తిరుగులేని ఆధిక్యతను సొంతం చేసుకున్నారు. 2004ఎన్నికల తర్వాత ఓటమి చవిచూస్తూ వస్తున్న టిడిపిని తొలిసారి ఎన్నికల బరిలోకి దిగి అత్యధిక మెజార్టీతో ఘన విజయం సాధించారు. వైసిపి అభ్యర్థి కోన రఘుపతిపై వేగేశన నరేంద్రవర్మ 27,768 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. బాపట్లలో హొరాహొరీగా జరిగిన పోరులో టిడిపిదేపై చేయగా నిలిచింది. ఎన్నికల ప్రక్రియ ప్రారంభం నుండి విస్తృత స్థాయిలో నరేంద్ర వర్మ విజయవకాశాలపై టిడిపి శ్రేణులు ఆశాభావంతో ఉన్నారు. ఊహించినట్లే నరేంద్ర వర్మకు ప్రజలు తిరుగులేని మెజారిటీ చేకూర్చారు.

మాట నిలబెట్టుకున్న నరేంద్ర వర్మ

బాపట్ల సీటును చంద్రబాబుకు కానుకగా ఇస్తానని ఎన్నికల ముందు ప్రకటించిన నరేంద్ర వర్మ తన మాటను నిలబెట్టుకున్నట్లు తెలిపారు. బాపట్లలో టిడిపిని గెలిపించి అధినేతకు కానుకగా ఇవ్వబోతున్నట్లు తెలిపారు. రాజకీయాల్లో రాణించాలనే తపనతో 2019లో టిడిపి టిక్కెట్ కోసం ప్రయత్నించి విఫలమయ్యారు. రెండేళ్ల క్రితమే బాపట్ల పర్యటనకు వచ్చిన చంద్రబాబు బహిరంగ సభలో నరేంద్ర వర్మను అభ్యర్థిగా ప్రకటించారు. అప్పటి నుండి టిడిపి కార్యక్రమాల్లో తనకంటూ ఒక ఇమేజ్ ఏర్పర్చు కున్నారు. టిడిపిలో క్రియాశీలకంగా పార్టీ శ్రేణులను ప్రోత్సహించారు. వారికి అవసరమైన సహకారాన్ని అందజేస్తున్నారు. టిడిపి బాధ్యులుగా వేగేశన నరేంద్రవర్మ క్షేత్రస్థాయిలో టిడిపిని బలోపేతం చేసేందుకు ప్రణాళికా బద్ధమైన కృషి చేశారు. నిరంతరం కార్యాచరణ రూపొందిం చుకొని ముందుకు సాగుతున్నారు. వైసిపి అక్రమాలపై టిడిపి ఆందోళనలు విస్తృత స్థాయిలో చేపట్టారు. నాలుగు సార్లు బాపట్లలో ఓటమిపాలైన టిడిపికి విజయాన్ని అందించారు. కార్యకర్తల్లో తానున్నాననే భరోసా కల్పిం చారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా టిడిపి గెలిచి తీరుతుం దని చంద్రబాబుకు ఇచ్చిన భరోసాను నిలబెట్టుకున్నారు.


ధృవీకరణ పత్రం అందుకుంటున్న ఎంఎల్‌ఎ నరేంద్రవర్మ

త్రిముఖ పోటీలోనూ టిడిపి ఘన విజయం

- ద్వితీయ స్థానంలో వైసిపి అభ్యర్థి వెంకటేష్
- ఆమంచి పోటీతో వైసిపికన్నా టిడిపి ఓట్లే చీలినట్లు అంచనా

ప్రజాశక్తి - చీరాల

నియోజకవర్గంలో త్రిముఖ పోటీ నెలకొన్నది. పోటీలో టిడిపి అభ్యర్థి ఎంఎం కొండయ్య ఘన విజయం సాధించారు. నియోజకవర్గంలో వరుసగా రెండో సారి టిడిపి విజయం సాధించింది. గత ఎన్నికల్లో టిడిపి నుండి గెలిచిన కరణం బలరామకృష్ణమూర్తి వైసిపిలో చేరారు. ఆయనతోపాటు కొంత మంది టిడిపి నాయకులు వెళ్లిన ప్పటికీ టిడిపి ఓటర్లు మారలేదనేం దుకు ఈ ఫలితాలే నిదర్శనం. నియోజకవర్గంలో 1.70 లక్షల ఓట్లు పోలయ్యా యి. వీటిలో టిడిపి అభ్యర్థి ఎంఎం కొండయ్యకు 71360 ఓట్లు వచ్చాయి. వైసిపి అభ్యర్థి కరణం వెంకటేష్‌కు 50802 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ అభ్యర్థి ఆమంచి కృష్ణ మోహన్‌కు 41295ఓట్లు వచ్చాయి. టిడిపి అభ్యర్థి కొండయ్య 20558ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. 2019 ఎన్నికల ఫలితాలతో పోల్చితే టిడిపి ఓట్లు తగ్గిన ప్పటికీ విజయం సాధించడం టిడిపి కార్యకర్తల్లో విజయో త్సాహాన్ని నింపింది. 2019ఎన్నికల్లో టిడిపి, వైసిపి ముఖాముఖి పోటీ నెలకొన్నది. అప్పటి ఎన్నికల్లో టిడిపికి 83వేల ఓట్లు రాగా వైసిపికి 65వేల ఓట్లు వచ్చాయి. ఈలెక్కన ప్రస్తుత ఎన్నికల్లో వైసిపికి ప్రస్తుతం 50వేల ఓట్లు మాత్రమే వచ్చాయి. అంటే ఆమంచి కృష్ణమోహన్ వైసిపి నుండి 15వేల ఓట్ల వరకు చీల్చ గలిగారు. గత ఎన్నికల్లో 83వేల ఓట్లు పొందిన టిడిపి ఈ ఎన్నికల్లో 71వేలకు పరిమితమైంది. అంటే ఆమంచి కృష్ణమోహన్ టిడిపి ఓట్లు కూడా 12వేల వరకు చీల్చగలిగారు. గత ఎన్నికల్లో బిజెపి పోటీలో ఉన్నది. బిజెపికి 5వేల ఓట్లు వచ్చాయి. జనసేన పొత్తుతో బిఎస్‌పి అభ్యర్థికి 2వేల ఓట్లు వచ్చాయి. ఇప్పటి ఎన్నికల్లో ఆ రెండు పార్టీలు పోటీలో లేకపోగా టిడిపి కూటమిలో ఉన్నాయి. ఓట్ల బదలాయింపు జరిగి ఉంటే గత ఎన్నికల్లో బిజెపికి వచ్చిన ఐదు వేల ఓట్లు, బిఎస్‌పికి వచ్చిన 2వేల ఓట్లు కూడా టిడిపి అభ్యర్థికే పడాల్సి ఉంది. ఆ లెక్కన చూస్తే టిడిపి అభ్యర్థికి 86వేల ఓట్లు రావాల్సి ఉండగా 71వేల ఓట్లకే పరిమితమైందంటే ఆమంచి కృష్ణమోహన్ పోటీ చేయడం వల్ల వైసిపికన్నా టిడిపికే ఎక్కువ నష్టం జరిగినట్లు విశ్లేషి స్తున్నారు.


డిక్లరేషన్ అందుకుంటున్న ఎంఎల్‌ఎ కొండయ్య

అవరోధాలను అధిగమించి ఘన విజయం

ఎన్ని అవరోధాలు ఎదురైనా తనపని తాను చేసుకుంటూ పార్టీని అభివృద్ధి చేసుకుని క్రింది స్థాయి కేడర్ నుండి అందరినీ ఏకతాటిపైకి తెచ్చినట్లు ఎంఎల్‌ఎ ఎంఎం కొండయ్య అన్నారు. ఇన్చార్జిగా బాధ్యతలు తీసుకున్నాక మరింత బాధ్యతగా పనిచేసినట్లు చెప్పారు. ఎవరెవరో అభ్యర్థులు వస్తారని ప్రచారాలు పెట్టినప్పటికీ అధిష్టానం తనకే సీటు ఇచ్చి నిలబెట్టిందని గుర్తు చేశారు. చీరాలలో టిడిపి అధినేత చంద్రబాబు సభ నిర్వహించడం కార్యకర్తల్లో మరింత ఉత్సాహం నింపిందని అన్నారు. వైసీపీ నుండి కరణం వెంకటేష్, కాంగ్రెస్ నుండి ఆమంచి కృష్ణమోహన్ మధ్య కొండయ్య గెలుపు అసాధ్యం అంటూ కొందరు ప్రచారం చేసినప్పటికీ కుటుంబ సభ్యులు, టిడిపి నాయకులు అందరూ కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారని అన్నారు. 20553 ఓట్ల మెజారిటీతో విజయం సాధించడం ప్రజల విజయమని అన్నారు.


బాపట్ల పార్లమెంటు సభ్యునిగా గెలుపొందిన తెన్నేటి కృష్ణప్రసాద్‌కు డిక్లరేషన్ అందజేస్తున్న కలెక్టర్ రంజిత్‌బాషా


విజయోత్సవంతో టిడిపి శ్రేణుల బైక్ ర్యాలీ

టిడిపి విజయోత్సవ ర్యాలీ

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ఎంఎల్‌ఎగా నక్కా ఆనందబాబు భారీ మెజారిటీతో గెలవడంతో టిడిపి రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. 500 ద్విచక్ర వాహనాలతో గ్రామంలో మూడు గంటలకుపైగా ర్యాలీ చేపట్టారు. సాయిబాబా తనవంతు టిడిపికి 3వేల ఓట్లకుపైగా మెజార్టీని తీసుకువస్తానని ఇచ్చిన హామీ మేరకు 4వేలకుపైగా మెజారిటీ రావడంతో ఉత్సాహం నెలకొంది. భట్టిప్రోలు టిడిపి కార్యాల యంలో సాయిబాబా టీవీ స్క్రీన్, టెంట్లు ఏర్పాటు చేసి ఓట్ల లెక్కింపు ఫలితాలను వీక్షించే ఏర్పాట్లు చేపట్టడంతో టిడిపి శ్రేణులు అధిక శాతం ఎప్పటికప్పుడు ఫలితాలను తెలుసుకుంటూ ఆనంద వ్యక్తం చేశారు.


పట్టణంలో టిడిపి శ్రేణుల సంబరాలు జరుపుకున్న కార్యకర్తలు

టిడిపి శ్రేణుల విజయోత్సాహం

ప్రజాశక్తి అద్దంకి

టిడిపి అఖండ విజయం సాధించడంతో పట్టణంలో టిడిపి కార్యకర్తలు, నాయకులు స్థానిక బంగళా రోడ్డులో మిఠాయిలు పంచుకొని, బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. గత ఐదేళ్ల నుండి దుష్ట పాలన నేటితో ముగిసిందని, అనేక మంది నాయకులు, కార్యకర్తలు ఇంటి నుండి బయటకు రావాలంటేనే అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని కార్యకర్తలు వాపోయారు. వైసిపి చేసిన అరాచకాలు అంతా ఇంతా కావన్నారు. మండలంలోని ఒక గ్రామంలో టిడిపి హయాంలో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు ఒక వైసీపీ నగదు జమ చేసుకున్న సందర్భాలు కూడా ఉన్నాయని తెలిపారు. మండల, గ్రామీణ ప్రాంతాల్లో టిడిపి శ్రేణులు ఈ గెలుపును తమ ఇంటి పండుగలా జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు గొట్టిపాటి రవికుమార్‌కు టిడిపి శ్రేణులు అభినందనలు తెలిపారు.

ప్రజల వెంటే ఉంటా : గొట్టిపాటి

ప్రజాశక్తి - అద్దంకి

ఎంఎల్‌ఎ గొట్టిపాటి రవికుమార్ గెలుపుకు కేరాఫ్ గా మారారు అంటే అతిశయోక్తి కాదని రాజకీయ విశ్లేషకులు చర్చిస్తున్నారు. టిడిపి అధిష్టాన నిర్ణయమే తన నిర్ణయంగా పనిచేస్తూ వస్తున్నారు. చంద్రబాబు వద్ద గొట్టిపాటి రవికుమార్‌కు ప్రత్యేక చొరవ ఉంది. కష్ట కాలంలో టిడిపి నుండి బయటకు వెళ్లకుండా ప్రతిపక్ష వైసిపిని తట్టుకొని నిలిచి టిడిపివైపే ఉన్నారు. దీంతో ఆర్థికంగా నష్టపోయిన సందర్భాలు ఉన్నాయనే చర్చ ఉంది. గతంలో అనేక సందర్భాల్లో ఆయన మాట్లాడిన ఆంధ్రప్రదేశ్ ఓటర్లు వైసిపికి తగిన బుద్ధి ఓటు ద్వారా చెప్పారని అన్నారు. ప్రజా సమస్యలు వదిలి కక్షలు, కార్పన్యాలను రెచ్చగొట్టి రాష్ట్ర పాలన భ్రష్టు పట్టించారని అన్నారు. ప్రజలు సొమ్మును ప్రజలకే ఇచ్చి తాను ప్రజల అకౌంట్లోకి జమ చేస్తున్నానని ప్రచారాలు చేసుకున్నారని అన్నారు. ఉద్యోగ, ఉపాధి సర్వనాశనం చేశారని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో మంత్రి అనేవారు ఏరోజైనా అభివృద్ధిపైన చర్చ పెట్టారాని ప్రశ్నించారు. ప్రధానంగా నీటిపారుదల ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఏ రోజైనా ఇచ్చారాని అన్నారు. రైతాంగం అనేక ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం పట్టించుకుందాని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ ఓటరు మహాశలు వైసీపీని ప్రజలు సాగనం పారని అన్నారు. అహంకారాన్ని, అరాచ కాన్ని ఆంధ్ర ఓటర్లు తిరస్కరించారని చెప్పారు. రాష్ట్రంలో ఒక్క కంపెనీ అయిన వచ్చిందాని అన్నారు. దీనికి ప్రధాన కారణం ప్రజలు తమకు అధికారం ఇచ్చారని, తాము చెప్పిందే వేదం అని నిన్నటి వరకు మాట్లాడారని విమర్శించారు. నియోజకవర్గంలో ఏ రోజు హింసకు తావు లేకుండా ప్రశాంతంగా ఉండాలని కోరిన మొదటి వ్యక్తి తానేనని అన్నారు. ఈ విజయం నియోజకవర్గ ప్రజలదేనని అన్నారు.


మిఠాయిలు పంచుతున్న బూర్లె అనిల్

నరేంద్రవర్మ గెలుపు అభివృద్ధికి మలుపు

ప్రజాశక్తి - బాపట్ల

టిడిపి ఎంఎల్‌ఎగా వేగేశన నరేంద్రవర్మ గెలిచిన ఆనందంతో ఆర్యవైశ్య సంఘం నాయకులు బూర్లె అనిల్ మిఠాయిలు పంచిపెట్టారు. ఇరవై ఏళ్ల తర్వాత టిడిపి జెండా ఎగరడం పట్ల ఆయన అమిత అనందం వ్యక్తం చేశారు. నరేంద్రవర్మ గెలుపు బాపట్ల అభివృద్ధికి మలుపని అన్నారు. టిడిపి కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు.

ఐదోసారి అసెంబ్లీకి గొట్టిపాటి రవికుమార్

మంత్రి పదవిపై కార్యకర్తల్లో ఆశలు

ప్రజాశక్తి - పంగులూరు

అవరోధాలు దాటుకుని, ప్రజల మనసులను గెలుచుకొని, ఐదోసారి ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్ అసెంబ్లీలోకి అడుగు పెడుతున్నాడు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోనే ఐదుసార్లు వరుసగా ఎంఎల్ఎగా గెలిచిన ఏకైక వ్యక్తిగా చరిత్ర సృష్టించారు. నియోజకవర్గంలో ఇప్పటి వరకు బాచిన చెంచు గరటయ్య నాలుగు సార్లు ఎంఎల్ఎగా గెలిచారు. ప్రస్తుతం రవికుమార్ ఐదోసారి గెలిచి ఆ రికార్డును అధిగమించారు. పెదనాన్న, మాజీ మంత్రి గొట్టిపాటి హనుమంతరావు వారసుడిగా రాజకీయాల్లోకి అడుగుపెట్టిన రవికుమార్ అనతి కాలంలోనే రాజకీయ ఉద్దండులను ఓడించి చరిత్ర సృష్టించాడు. రాజకీయ క్రీడలో తనకు ఎదురు లేదని మంగళవారం నాటి విజయంతో ఐదవ సారి గెలిచి ప్రజా నాయకుడిగా నిలిచాడు. గొట్టిపాటి రవికుమార్ 2004లో జరిగిన ఎన్నికల్లో మార్టూరు నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా ఆయన సోదరుడు గొట్టిపాటి నరసింహారావుపై విజయం సాధించారు. నియోజవర్గాల పునర్విభజనలో మార్టూరు రద్దు కావడంతో 2009ఎన్నికల్లో సీనియర్ నాయకులు కరణం బలరామకృష్ణమూర్తిపై అద్దంకి నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి విజయ సాధించారు. 2014లో అద్దంకిలో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి కరణం వెంకటేష్‌పై విజయం సాధించి తండ్రి కొడుకులపై విజయం సాధించి చరిత్ర సృష్టించారు. గెలిచిన రెండేళ్లకు అప్పటి అధికార



ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్

టిడిపిలో చేరారు. 2019 ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసిన సీనియర్ నేత బాచిన చెంచు గరటయ్యపై టిడిపిగా పోటీ చేసి 12,500 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ప్రస్తుత ఎన్నికల్లో 25వేల ఓట్ల మెజారిటీతో వైసీపీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డిపై విజయం సాధించి తనకు ఎదురులేదని నిరూ పించు కున్నారు.

అవరోధాలను ఎదుర్కొని

2019లో వైసీపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి టిడిపికి చెందిన ఎంఎల్ఎగా ఉన్న గొట్టిపాటి రవికుమార్‌పై ప్రభుత్వం అనేక నిర్బంధాలు విధించింది. తనకున్న వ్యాపారాలు అన్నిటిని నిలిపి వేసింది. ఆర్థిక వనరులను ఎక్కడికక్కడ కట్టడి చేసింది.

ప్రధాన సమస్యలపై దృష్టి పెట్టాలి

అద్దంకి నియోజవర్గంలో దశాబ్దాలుగా పేరుకు పోయిన సమస్యలైన పోలిరెడ్డి ఎత్తిపోతల పథకం, భవనాసి రిజర్వాయర్ నిర్మాణం వంటి సమస్యలు ఉన్నాయి. రైతాంగ వ్యవసాయానికి ఎంతో ఉపయోగపడే ఈ రెండు పథకాలు రెండు దశాబ్దాలుగా అసంపూర్తిగా ఆగిపోయి ఉన్నాయి. జిల్లాలో పేరున్న నాయకుడిగా శాసనసభలో ఈ సమస్యలను ప్రస్తావించి పరిష్కారం చేస్తే నియోజవర్గంలో సుమారు 30వేల ఎకరాలకుపైగా సాగునీరు, 10 గ్రామాలకు తాగునీటి సమస్య పరిష్కారం అవుతుంది. దీనిపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. అద్దంకిలో టిట్కో గృహాల సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉంది. గుండ్లకమ్మ ప్రాజెక్ట్ నిర్వాసితుల సమస్య అనేక సంవత్సరాలుగా పరిష్కారం కాకుండా ఉన్నాయి.

మంత్రి పదవి వరించేనా

అద్దంకి నియోజకవర్గం 1955లో ఏర్పడింది. ఇప్పటివరకు 17 సార్లు ఎన్నికలు జరిగి ఎమ్మెల్యేలు ఎన్నికయ్యారు. అయితే ఇంతవరకు అద్దంకి ఎంఎల్ఎలుగా పని చేసిన వారికి ఎవరికీ మంత్రి పదవి దక్కలేదు. సీనియర్ నాయకులుగా, నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించిన బాచిన చెంచుగరటయ్య, కరణం బలరామకృష్ణమూర్తి గ్రూప్ రాజకీయాల కారణంగా మంత్రి పదవులను దక్కించుకోలేకపోయారు. అయితే గొట్టిపాటి రవి కుమార్‌కు, వరుసగా ఐదుసార్లు ఎన్నికైన సీనియర్ నేతగా ఈసారి టిడిపి ప్రభుత్వ మంత్రి వర్గంలో స్థానం దొరుకుతుందని నాయకులు, కార్యకర్తలు భావిస్తున్నారు. అద్దంకిలో పోటీ చేయటమే కాకుండా కొన్ని నియోజక వర్గాల బాధ్యతలు కూడా చూసిన రవికుమార్ టిడిపి అధినేత చంద్రబాబుకు బాగా సన్నిహితునిగా మారాడని, అందువలన ఈసారి కచ్చితంగా మంత్రి పదవి రవికుమార్‌ను వరిస్తుందని చర్చ జరుగుతుంది.



డిక్లరేషన్ అందుకుంటున్న ఎంఎల్ఎ నక్క ఆనందబాబు

ఆనందబాబుకు భారీ మెజారిటీ

ప్రజాశక్తి - వేమూరు

టిడిపి అభ్యర్థి, మాజీ మంత్రి నక్క ఆనందబాబు 21,506 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందారు. నాయకుల అంచనాలకు అందని విధంగా మెజారిటీ రావడం టిడిపి శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. చుండూరు మండలం నుండి లెక్కింపు ప్రారంభమైంది. ఓట్ల లెక్కింపు ప్రారంభమైనప్పటి నుండి టిడిపికి మెజారిటీ వస్తూ నాలుగు రౌండ్లు పూర్తికాగానే వైసిపికి 28ఓట్లు మెజార్టీ లభించింది. దీంతో కొంతమేర వైసీపీ శ్రేణుల్లో ఉత్సాహం కనిపించింది. 5వ రౌండ్ ప్రారంభం కాగానే ఈ మెజారిటీ కాస్త అధిగమించి టిడిపి పుంజుకుంది. క్రమంగా 21,506కు చేరుకోవడం టిడిపి శ్రేణుల్లో ఆనందాన్ని కలిగించింది. నోటతో కలిపి 16 మంది అభ్యర్థులు బరిలో నిలబడగా చివరి రౌండు పూర్తయ్యేసరికి వైసీపీ అభ్యర్థి వరికూటి అశోక్ బాబుకు 69,347 ఓట్లు రాగా, టిడిపి అభ్యర్థి నక్క ఆనందబాబుకు 89582 ఓట్ల లభించాయి. కాంగ్రెస్ అభ్యర్థి బూరగా సుబ్బారావుకు 1579 ఓట్లు వచ్చాయి. నోటాకు 1682 ఓట్లు పడ్డాయి. భట్టిప్రోలులో 4వేల కుపైగా టిడిపికి మెజార్టీ రావడంపట్ల టిడిపి గ్రామ నాయకుల్లో మరింత ఉత్సాహం కనిపించింది. మండలంలోని ఐలవరంలో వైసీపీకి కొంత మెజార్టీ లభిస్తుందని ఆశించినప్పటికీ నిరాశ, భంగపాటు తప్పలేదు. ఈ గ్రామంలో 506 ఓట్లు టిడిపికి మెజార్టీ లభించింది. ఐదు మండలాలుండగా చుండూరు, అమర్తలూరు మండలాల్లో వైసీపీ, టీడీపీ మధ్య గట్టి పోటీ కొనసాగగా వేమూరు, కొల్లూరు, భట్టిప్రోలు పోలింగ్ బూతులు లెక్కింపు పూర్తయ్యేసరికి టిడిపికి పూర్తి మెజారిటీ కనిపించింది. ఈసందర్భంగా నక్క ఆనందబాబు మాట్లాడుతూ ప్రజలు తనపై నమ్మకంతో ఇంత మెజార్టీ అందించినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుని అభివృద్ధికి తన వంతు కృషిచేస్తానని అన్నారు. టిడిపి గెలుపు పట్ల నియోజక వర్గంలోని వివిధ గ్రామాల్లో టిడిపి కార్యకర్తలు, నాయకులు విజయోత్సవం జరుపుకున్నారు.

హ్యాట్రిక్ విజయం సాధించిన 'అనగాని'

ప్రజాశక్తి - రేపల్లె

ఓట్ల లెక్కింపు సందర్భంగా ఫలితాల కోసం ప్రజలు ఆసక్తిగా ఎదురు చూశారు. కార్యాలయాలు, దుకాణాల్లో పని చేసే ప్రజలు కూడా తమ పనులు పక్కన పెట్టి ఫలితాల కోసం ఎదురు చూశారు. ఫలితాలు వెల్లడవుతున్న క్రమంలోనే టిడిపి నాయకులు అనేక చోట్ల విజయోత్సాహంతో కేకులు కట్ చేస్తూ సంబరాలు చేసుకున్నారు. ఎంఎల్ఎ అనగాని సత్యప్రసాద్ హ్యాట్రిక్ విజయం సాధించారు. టిడిపి, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థిగా సత్యప్రసాద్ వైసిపి అభ్యర్థి డాక్టర్ ఈవూరు గణేష్‌పై 40వేల ఓట్ల



డిక్లరేషన్ అందుకుంటున్న ఎంఎల్ఎ సత్యప్రసాద్

అత్యధికంతో గెలుపొందారు. 2014, 2019 ఎన్నికల్లో ఎంఎల్ఎగా ఎన్నికైన ఆయన మూడోసారి గెలిచిన హ్యాట్రిక్ కొట్టారు. రాష్ట్ర విభజన అనంతరం 2014 ఎన్నికల్లో ఎంఎల్ఎగా ఎన్నికైన ఆయన అభివృద్ధిని పరుగులు పెట్టించారు. 2024 ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో ఘనవిజయం సాధించారు. 14మంది అభ్యర్థులు పోటీ చేసినప్పటికీ ప్రధానమైన పోటీ టిడిపి, వైసిపి మధ్యనే జరిగింది. ఈ సందర్భంగా టిడిపి, తెలుగు యువత, తెలుగు మహిళలు, ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, జనసేన, బిజెపి నాయకులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

మంత్రులుగా పనిచేసిన ఎంఎల్ఎలు

ప్రజాశక్తి - వేమూరు

ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో వేమూరు నియోజకవర్గం 1955లో ఏర్పడింది. అప్పటి నుండి 2009వరకు జనరల్ కేటగిరిలో కొనసాగింది. 2009లో నియోజక వర్గాల పునర్విభజనలో భాగంగా వేమూరు ఎస్సీ రిజర్వ్ చేయబడింది. అంతేకాక నియోజకవర్గంలో గెలుపొందిన నాయకులు రాష్ట్ర మంత్రులుగా పనిచేసే గుర్తింపు సాధించారు. 1955లో 63,450 ఓట్లు ఉండగా కాంగ్రెస్ అభ్యర్థిగా కల్లూరి చంద్రమౌళి సిపిఐ నాయకులు గురకపూడి జోసఫ్‌పై 17,428 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. 1962లో కాంగ్రెస్ అభ్యర్థి కల్లూరు చంద్రమౌళి కృషి కార్‌లోక్‌పార్టీ అభ్యర్థి యడ్లపాటి వెంకట్రావుపై 719 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 1967లో కృషికార్ లోక్ పార్టీ అభ్యర్థి ఎడ్లపాటి వెంకట రావు కాంగ్రెస్ అభ్యర్థి నన్నపనేని వెంకటరావుపై 4797 ఓట్ల మెజార్టీతో గెలుపొందరు. 1972లో స్వతంత్ర పార్టీ అభ్యర్థి ఎడ్లపాటి వెంకట్రావు కాంగ్రెస్ అభ్యర్థి లంకపల్లి రాఘవయ్యపై 1297 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 1978లో కాంగ్రెస్ అభ్యర్థి యడ్లపాటి వెంకట్రావు జనతా పార్టీ అభ్యర్థి కొడాలి వీరయ్యపై 506 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 1983లో టిడిపి అభ్యర్థి నాదెండ్ల భాస్కరరావు కాంగ్రెస్ అభ్యర్థి యడ్లపాటి వెంకట్రావుపై 24645 ఓట్లు మెజార్టీతో గెలిచారు. 1985లో టిడిపి అభ్యర్థి కొడాలి వీరయ్య కాంగ్రెస్ అభ్యర్థి పిఎట్‌వి ప్రసాదరావుపై 8116 ఓట్లతో గెలుపొందారు. 1989లో కాంగ్రెస్ అభ్యర్థిగా పాలపాటి ధర్మారావు టిడిపి అభ్యర్థిగా ఎడ్లపాటి వెంకట్రావుపై 9827 ఓట్లు మెజార్టీతో గెలిచారు. ఆ సమయంలో ధర్మారావు రాష్ట్ర మంత్రిగా పనిచేశారు. 1994లో టిడిపి అభ్యర్థిగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ కాంగ్రెస్ అభ్యర్థి ఆలపాటి ధర్మారావుపై 10,194 ఓట్లుతో గెలుపొందారు. 1999లో టిడిపి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కాంగ్రెస్ అభ్యర్థి ఆలపాటి ధర్మారావుపై 18947 ఓట్లు మెజారిటీతో గెలుపొంది రాష్ట్ర మంత్రిగా పనిచేశారు. 2004లో కాంగ్రెస్ అభ్యర్థి సతీష్ పాలరాజు టిడిపి అభ్యర్థి రాజేంద్రప్రసాద్‌పై 8721 ఓట్లు మెజార్టీతో గెలిచారు. 2009లో నియోజకవర్గాల పునర్విభజనలో వేమూరు ఎస్సీ రిజర్వ్ చేయబడింది. అప్పటి ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి నక్కా ఆనందబాబుపై కాంగ్రెస్ అభ్యర్థి మెరుగు నాగార్జున, ప్రజారాజ్యం అభ్యర్థిగా కత్తి పద్మారావు పోటీ చేశారు. ఈ పోటీలో నక్కా ఆనందబాబుకు 2230 ఓట్లు మెజార్టీతో గెలిచారు. 2014లో టిడిపి అభ్యర్థి నక్కా ఆనందబాబు వైసీపీ అభ్యర్థి మెరుగు నాగార్జునపై 2127 ఓట్లు మెజార్టీతో గెలిచారు. ఆనందబాబు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా పని చేశారు. 2019లో వైసిపి అభ్యర్థి మెరుగు నాగార్జున, టిడిపి అభ్యర్థి నక్కా ఆనందబాబు, జనసేన పార్టీ అభ్యర్థి అప్పికట్ల భరత్ భూషణ్ పోటీ చేయగా మేరుగ నాగార్జున 9999 ఓట్ల మెజార్టీతో గెలుపొంది సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా పనిచేశారు. 2024 తాజా ఎన్నికల ఫలితాల్లో వైసీపీ అభ్యర్థి వరికుటి అశోక్ బాబుపై నక్క ఆనందబాబుకు 21516 మెజారిటీతో గెలుపొందారు.



పాత బస్టాండ్ సెంటర్లో జిబిసి రోడ్డు

నిర్మానుష్యంగా పట్టణ రహదారులు

ప్రజాశక్తి - బాపట్ల

ఓట్ల లెక్కింపు సందర్భంగా పోలీసులు పట్టణంలో పూర్తిస్థాయిలో దుకాణాలను మూయించారు. వాహనాల రాకపోకలను దారి మళ్ళించారు. దీంతో పట్టణంలో ప్రధాన రహదారులు నిర్మానుష్యంగా కనిపించాయి. తెల్లవారు జాము నుండే పోలీసు ఆంక్షలతో పట్టణంలో జన సంచారం స్తంభించింది. కేవలం మందుల షాపులు తెరిచేందుకు మాత్రమే అనుమతిచ్చారు. ఎన్నికల ఫలితాల అనంతరం ఏ విధంగా అయిన అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా పోలీసులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. బుధవారం వరకు మద్యం షాపులకు సీలు వేయించారు. పట్టణంలో మారుమూల ప్రాంతాలకు సైతం పోలీసు పహారా ఏర్పాటు చేశారు. ఎటువంటి గొడవలకు తావు లేకుండా కీలకమైన ప్రాంతాల్లో పోలీసు పికెటింగ్ ఏర్పాటు చేశారు. పట్టణంలో పోలీసుల నిబంధనలు అతిక్రమించి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిఐ శ్రీనివాసులు హెచ్చరించారు.



ర్యాలి నిర్వహిస్తున్న టిడిపి శ్రేణులు

టిడిపి విజయోత్సవ ర్యాలీ

ప్రజాశక్తి - కొల్లూరు

రాష్ట్రంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధించిన సందర్భంగా తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కనగాల మధుసూధన ప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం పెద్ద ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



విజయోత్సవ ర్యాలి నిర్వహిస్తున్న టిడిపి, జనసేన కార్యకర్తలు

పర్చూరు : టిడిపి అభ్యర్థి ఏలూరు సాంబశివరావు మూడోసారి గెలుపొంది హ్యాట్రిక్ సాధించటంతో స్థానిక టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలతో స్థానిక బొమ్మల సెంటర్లో ఆనందోత్సవాలు జరుపుకున్నారు. ద్విచక్ర వాహనాలపై నినాదాలు చేసుకుంటూ కేరింతలు కొడుతూ ప్రధాన వీధుల్లో బైక్ ర్యాలీ నిర్వహించారు. బాణాసంచా కాల్చారు. ఎన్నికల లెక్కింపు సందర్భంగా దుకాణాలన్ని మూయడంతో నిత్యవసర సరుకులకు కొంత ప్రజానీకం ఇబ్బంది పడ్డారు. కనీసం కాఫీ, టీ కూడా అందుబాటులో లేక ఇబ్బందులు పడ్డారు.

యద్దనపూడి : మండలంలోని అన్ని గ్రామాల్లో టిడిపి నాయకులు, కార్యకర్తలు బాణా సంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఓట్ల లెక్కింపులో టిడిపి విజయం సాధించడంతో యువకులు బైకులపై గ్రామాల్లో కలియ తిరిగి బానా సంచా కాల్చారు. పూనూరు గ్రామంలో ఎన్‌టిఆర్ గ్రహానికి పాలాభిశేఖం చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


జయహో గొట్టిపాటి
దిగ్విజయహో.. గొట్టిపాటి
Minister
Ravi
Anna
ప్రజలలో ఒకడిగా... కార్యకర్తలకు స్నేహితుడిగా.. హంగు,
ఆర్భాటాలకు దూరంగా.. అనునిత్యం ప్రజలతో మమేకం అవుతూ..
ఆత్మీయత పంచుతూ.. ఓటమి ఎరుగని నేతగా.. వరుస విజయాలతో
విజయబేరి మోగిస్తూ.. నేడు ప్రజావిజయం తో ఐదోసారి శాసన సభ్యుడిగా
గెలుపొందిన ప్రియతమ నాయకులు, శాసన సభ్యులు
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారికి విజయోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ..
మంత్రి వర్యులుగా బాధ్యతలు చేపట్టి నియోజకవర్గ అభివృద్ధికి
దిశానిర్దేశం చేయాలని కోరుకుంటూ....
తేలప్రోలు రమేష్
టిడిపి బాపట్ల పార్లమెంట్ అధికార ప్రతినిధి,
కుందుర్రు
దూపాటి ఏసోబు
టీడీపీ రాష్ట్ర కార్యదర్శి,
తంగేడు మల్లి
సన్నెబోయిన ఏడుకొండలు,
మాజీ ఎంపీపీ
పుట్టా వారి పాలెం
తేళ్ల శ్రీనివాసరావు
మాజీ జడ్పిటిసి
మక్కెనవారిపాలెం
దుద్దేల గాలెయ్య
మాజీ సొసైటీ అధ్యక్షులు, ఏల్చూరు
జిర్రా విజయబాబు
సర్పంచి, పాతమాగులూరు
నాగబోతు సుజాత
జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి
కుందుర్రు
కొనికి గోవిందమ్మ
మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు,
పుట్టా వారి పాలెం
పసుపులేటి కోటేశ్వరరావు
మండల తెలుగు రైతు సంఘం అధ్యక్షులు,
బండివారిపాలెం
అనంతవరపు దేవా
టిడిపి మండల ప్రధాన కార్యదర్శి,
సజ్జాపురం
సన్నె బోయిన గురుయాదవ్,
మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు,
పుట్టా వారి పాలెం
దిండు హనుమంతరావు
సర్పంచి, అడివి పాలెం
గంజి శ్రీను
జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు,
చవిటి పాలెం
పెరుమాళ్ల వీరయ్య
టిడిపి గ్రామ అధ్యక్షులు,
మాజీ సర్పంచి, గురిజేపల్లి
తేలప్రోలు వెంకట్రావు
టిడిపి నాయకులు, సజ్జాపురం.
చల్లా బ్రహ్మా రావు
టిడిపి నాయకులు,
పాతమాగులూరు
గుళ్ళ ఏడుకొండలు
మాజీ సర్పంచి, చవిటి పాలెం
పూల రాము,
టిడిపి నాయకులు
నెహ్రూ నగర్ కాలనీ
తెలుగుదేశం పార్టీ - సంతమాగులూరు మండలం,బాపట్ల జిల్లా